# ప్రియతమా!

## -పంతం సుజాత



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించ కూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!



'ఈ వేళలో నీవు ఏం చేస్తూ వుంటావో...'

పాట విన్నప్పుడల్లా నువ్వే గుర్తు కొస్తావు. అది ఆ పాట గొప్పతనమా! లేక నీ ఊహ గొప్పతనమా!

నెలవంకని చూస్తే నీ నవ్వు గుర్తొస్తుంది.

అది నెలవంక అందమా! లేక నీ జ్ఞాపకపు ఆనందమా!

కృష్ణశాస్త్రి కవిత చదివితే నీమాట గుర్తొస్తుంది.

అది ఆయన భావుకత్వపు మహత్యమా! లేక నీ సాన్నిహిత్యపు సుగంధమా!

ఏమోబాబు నాకైతే ఒక్కటే అనిపిస్తోంది. అన్నింటిలోనూ నువ్వున్నావు కాబట్టి నువ్వే గొప్పవాడివి. నిన్ను ప్రేమించడానికి కూడా నీ అనుమతి తీసుకోవాలేంటి బడాయి కాకపోతే. నా ప్రేమని నువ్వు నాటకం అన్నా సరే నిన్ను ప్రేమిస్తూనే వుంటాను. ఏం చేసుకుంటావో చేసుకో పో...

'వైష్ణవి' తల తిప్పి చూసింది. భర్త ఆదమరచి నిద్రపోతున్నాడు. ఆమె మురిపెంగా చూసుకుని చిన్నగా కదిలి అతని బుగ్గమీద పెదవులాన్చింది. ఆమాత్రానికే మనోహర్ మెదిలి ఆమెను దగ్గరగా పొదువుకున్నాడు. అతని కుడి భుజం మీద ఆమె తలాన్చింది. అతని చెయ్యి ఆమె మెడ వెనుకగా వీపుని చుట్టి నడుం వంపులో వున్న ఆకర్షణకి ఆగిపోయింది. చేతివేళ్లు ముడతల్ని పరిశోధిస్తున్నాయి. ఆమె మెలుకువగా వుందని గమనించి ''పడుకో మధూ చాల టైం అయ్యింది'' అన్నాడు.

ఎర్రబడ్డ ఆమె ముఖంమీద నీలం రంగు బెడ్‌లైట్ పడి వింత రంగు వచ్చింది.

''నా పేరు అది కాదు'' అంది కోపంగా.

''ఓ...సారీ అక్కడ వున్నాననుకుని అలా అన్నాను. అలవాట్లో పొరపాటు. సరేలే పడుకో'' వేళ్లమధ్య కండని చిన్నగా నొక్కి చెప్పాడు. వైష్ణవికి ఒళ్లు మండిపోయింది. కసిగా పళ్లు నూరింది.

''అలాంటి గుర్తులేం పెట్టకండి. మా ఆయన చూస్తే ఊరుకోడు'' రిటార్ట్ ఇచ్చింది.

హై ఓల్టేజ్ షాక్ తగిలినట్టు గెంతి కూర్చున్నాడు మనోహర్. నిద్ర మత్తు ఎగిరిపోగా ''ఏమిటీ అన్నావు'' అన్నాడు.

''సారీ అలవాట్లో పొరపాటు'' కంగారు నటించింది.

''నా మనసుమీద ఎంత దెబ్బ కొట్టావు వైష్ణవి'' నాటకీయంగా అన్నాడు.

''భార్య పక్కలో వుండగా యింకో అమ్మాయి పేరు కలవరించడం కంటే పెద్ద దెబ్బా యిది.''

''అది వేరు యిది వేరు'' బుకాయించబోయాడు.

''ఏంకాదు రెండూ ఒక్కటే'' తెగేసి చెప్పి, అటు తిరిగి పడుకుంది.

అతని నవ్వు చూస్తే ఆమెకి నెలవంక గుర్తొస్తుంది. కాని అదేం చిత్రమో ఆమె కోపం చూసినా అతనికి సూర్యుడు గుర్తురాడు. మళ్లీ చంద్రుడే. ఆమె ముఖం తనవైపు తిప్పుకున్నాడు మనోహర్.

★ ★ ★

ఆఫీసునుండి యింటికొచ్చిన మనోహర్‌కి టీ యిచ్చింది వైష్ణవి. అతను రిలాక్స్‌గా కూర్చుని టీ సేవిస్తూ అన్నాడు.

''టీలో మాధవైతే తప్పకుండా యాలికపొడి వేస్తుంది. నాకిష్టమని తనకి తెలుసు.''

''ఇంకోసారి ఆ పేరు ఎత్తారంటే ఊరుకోను'' వైష్ణవి విరుచుకు పడింది.

''అదే మరి తనకీ, నీకూ తేడా. నీ గురించి అక్కడ చెబుతాను. నవ్వుతూ వింటుంది తప్ప విరుచుకు పడదు. నిన్నొకసారి అక్కడికి తీసుకెళ్లాలి.''

''నేను చస్తే రాను.''

''పోనీ తననే యిక్కడికి తీసుకొస్తాను.''

''ఇద్దర్నీ గుమ్మంలోనే నరికేస్తాను.''

''నరకాల్సింది మమ్మల్నికాదు. నిన్ను నాకంటగట్టిన పేరయ్యని.''

''వాడు యింకెక్కడున్నాడు. ఎప్పుడో పోయాడు.''

''అందుకే బతికిపోయాడు వెధవ.''

వైష్ణవి ఫక్కుమని నవ్వింది.

మనోహర్ రడీ అవుతుంటే ఎక్కడికని అడిగింది.

''మధు రమ్మని ఫోన్ చేసింది'' కేజువల్‌గా అన్నాడు.

''సరిగ్గా చెప్పండి'' విసుక్కుంది.

''ఎల్లుండి కేంప్‌కి వెళ్లాలి. టికెట్ రిజర్వ్ చేయించుకొస్తాను'' చెప్పి బయటకెళ్లిపోయాడు.

★ ★ ★

మనోహర్ సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకుంటున్నాడు.

''ఎన్నోరోజులు కేంప్'' పక్కనే కూర్చున్న వైష్ణవి దిగులుగా అడిగింది.

''మూడురోజులు. హ్యాపీగా గడిపి వస్తాం.''

''ఇంకొకళ్ళు ఎవరు?''

''అబ్బబ్బ ఎన్నిసార్లు చెప్పాలి. తనే నీ చెల్లెలు మాధవి'' విసుగు నటించాడు.

''నా చెల్లా! ఆ రాక్షసి కూడా వస్తోందా!'' ఆరా తీసింది.

''పోనీ నువ్వే చెల్లివి. అసలు మధు కోసమే కదా నేను వెళ్లేది. ఊటి, బెంగుళూరు చూడాలని వుంది డార్లింగ్ అంది. సరే అని ఈ కేంప్ వేయించుకున్నాను.''

''నాకూ చూడాలని వుంది. నేనూ వస్తాను'' గారాలు పోయింది.

''ఒకసారి చూసివస్తే అన్నీ తెలుస్తాయి కదా! మనం నెక్స్ట్ టైం వెళ్దాం'' నచ్చజెప్పి సూట్‌కేస్ పట్టుకుని నిల్చున్నాడు మనోహర్. వైష్ణవి అతని ఎదురుగా వచ్చింది.

''నిజం చెప్పండి. మీ లైఫ్‌లో యింకో అమ్మాయి లేదు కదూ!''

''ఉందంటుంటే''

''నామీద ఒట్టు వేసి చెప్పండి'' అతని చెయ్యి తలమీద పెట్టుకుని అడిగింది.

''వెయ్యలేను వైష్ణవి. నా మధుకి అన్యాయం చెయ్యలేను'' చెయ్యి వెనక్కి తీసేసుకున్నాడు.

''పైగా మధు కూడా ఒప్పుకోదు. నేను లేకుండా తను వుండలేదు. పిచ్చిపిల్లకి నేనంటే ప్రాణం'' అతని కళ్లల్లో అల్లరి నవ్వు.

''ఆ అమ్మాయి అంటే కాదు కాని ఆ పేరంటేనే అసూయ కలుగుతోంది. అంత తీయగా నన్నెప్పుడైనా పిలిచారా?''

''వెళ్లొస్తానూ. మధు స్టేషన్‌కి వచ్చేసి వుంటుంది'' బయలుదేరాడు మనోహర్.

''వెళ్లండి వెళ్లండి. నన్నొదిలి మీరెక్కడికి వెళ్లగలరు. ఎక్కడెక్కడ తిరిగినా యిక్కడికి రావలసిందే'' ధీమాగా సాగనంపింది.

ఆమెకది అలవాటైపోయింది. భర్త జీవితంలో యింకో స్త్రీ లేదని ఖరాఖండిగా తెలిసినా అతని మాటలకి రిటార్ట్ యివ్వడం మానదు. ఆ దెబ్బకి అతను షాక్ అయితే ఆమె నవ్వడం మానదు.

★ ★ ★

మనోహర్ వెళ్లిపోయాక వైష్ణవికి ఏం తోచలేదు. భోజనం చెయ్యాలనిపించక అల్మారాలన్నీ సర్దుతూ కూర్చుంది. పెళ్లి ఆల్బం దుమ్ము దులిపి ఫోటోలు చూస్తూ ఓచోట ఆగి చిన్నగా నవ్వుకుంది.

పెళ్లిలో మనోహర్ తెరచాటుగా చూసిన దొంగ చూపులు ఎవరూ పట్టుకోలేకపోయినా కెమెరా పట్టుకుంది. పెళ్లయ్యాక ఆ ఫోటో చూసి ఎంత ఏడిపించిందని. అతను పాపం ఏమీ అనలేక దోషిలా వెర్రి నవ్వు నవ్వేవాడు. అన్నీ సర్దేసిన తర్వాత స్నానం చేసి తెల్లచీర కట్టుకుంది.

''పెళ్లానికి ఓ మూర మల్లెపూలు తేవాలని తెలీదు కాని కబుర్లు చెబ్తారా?'' తెల్లచీర కట్టిన ప్రతిసారి అనేమాట అది.

''హు! మాధవికే ఎప్పుడూ పట్టుకెళ్లలేదు. నీకెలా తెస్తాననుకున్నావు'' అనేవాడు.

అలాంటప్పుడు ఆమె ఆయుధం అందంగా పెంచుకున్న చేతిగోళ్లు.

ఆలోచనల్లో పడి ఆమె ఎప్పుడు నిద్రపోయిందో. మెలకువ వచ్చేసరికి తెల్లారిపోయింది. ఎవరో తలుపు బాదుతుంటే వెళ్లి తీసింది. ఎదురుగా మనోహర్ కొలీగ్ నిల్చున్నాడు. ఎదురింట్లో వుంటాడు. మనిషి ఆయాసంతో రొప్పుతున్నాడు.


''సిస్టర్... మనోహర్ ఎక్కిన ట్రైన్‌కి ఏక్సిడెంట్ అయ్యింది తెలుసా!'' అన్నాడు.

ఆమె స్థాణువైపోయింది. విషయం తెలిసి యిరుగు పొరుగు వాళ్లు వచ్చారు. నలుగురి సాయంతో రైల్వే హాస్పిటల్‌కి వెళ్లింది వైష్ణవి. మనసులో బాధంతా గొంతు దగ్గర వుండముట్టుకుపోయి అటు కన్నీరు, యిటు మాట రాకుండా అడ్డుపడుతోంది. పిచ్చిదానిలా దిక్కులు చూస్తోంది.

అందరూ బాధతో హాహాకారాల మధ్య ఆమె భర్తని వెతుకుతోంది. ఓచోట నేలమీద పడుకోబెట్టి వున్నాడు మనోహర్. పక్కనే ఒక అమ్మాయి కూర్చుని ఏడుస్తోంది. చూపులు తిప్పుకోలేనంత అందంగా వుంది. వైష్ణవి అదేమీ గమనించకుండా భర్తని కదుపుతూ ''ఏమండీ'' అంటూ ఆదుర్దాగా పిలుస్తోంది.

ఇంతలో డాక్టర్ వచ్చి పరీక్షించి ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్లమని నర్సుకి ఆదేశించాడు. మనోహర్‌ని థియేటర్ వైపు తరలిస్తుండగా అప్పుడు మాట్లాడింది ఆ అమ్మాయి. ''మీరు వైష్ణవి కదూ!'' నుదురుకి తగిలిన దెబ్బకి రక్తం కారుతుంటే కర్చీఫ్ అడ్డం పెట్టుకుంటూ అంది.

వైష్ణవి అంత బాధలోనూ ఆశ్చర్యపోయి తలూపింది.




## A జోక్స్

### ఆశ

''ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకుంటావా?'' భార్యని అడిగాడు భర్త.

''మీరే చేయించుకోండి. నాకింకా పిల్లల మీద ఆశ చావలేదు'' అమాయకంగా చెప్పిందా ఇల్లాలు.

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

★★★

### ఉపయోగం

''మీ ఆయనకి విడాకులు ఎందుకు ఇవ్వాలనుకుంటున్నారు'' అడిగాడు లాయర్ సంతానలక్ష్మిని.

''ఏం చెయ్యమంటారు? బోలెడు కట్నం పోసి కొన్నాను. దేనికీ ఉపయోగపడ్డం లేదు. బెడ్రూంలోకి వచ్చిన వెంటనే ముసుగుతన్ని పడుకుంటున్నారు'' అంది సంతానలక్ష్మి.

-చందూ వంశీ (నంద్యాల)


★★★

''నమస్తే నా పేరు మాధవి.''

★ ★ ★

ఇన్నాళ్లూ సరదాగా అనుకుంటున్నవన్నీ నిజమేనా! నిజంగా నిజమే. భర్త తనను వదిలి ఎక్కడికెళ్లగలడన్న ధీమా! ఎక్కడెక్కడ తిరుగుతున్నా అతని ప్రాణం తనకోసమే కొట్టుకుంటుందన్న నమ్మకం. ఏమైపోయాయి అవన్నీ.

ఏముంది జీవితం. ఇంకేం మిగిలింది. కోయిల పాటలా తీయగా సాగిపోతున్న కాపురంలో ఈ చేదేమిటి? ఇంతగా నమ్ముకున్న మనిషి అన్యాయం చేస్తే యింక ఈ నమ్మకాన్ని నమ్మేదెవరు. వైష్ణవి నిర్లిప్తంగా చూసింది. మాధవి చెప్పడం ప్రారంభించింది.




★ ★ ★

ట్రైన్‌లో నా ఎదురుగా కూర్చున్న ఆయన నేను చదివే పుస్తకం మీద పేరు చూసి ఆశ్చర్యంగా అన్నారు.

''మీ పేరు మాధవా''

ఆయన నాతో పరిచయం పెంచుకోవడానికి ఈదారిలో వచ్చారనుకుని నవ్వుకున్నాను. ఎందుకంటే నా అందం మీద నాకున్న నమ్మకం అలాంటిది.

''నా పేరు మాధవి. అందులో విశేషం ఏముంది'' అన్నాను.

''ఉంది. ఐయాం మనోహర్. మీ పేరంటే నాకు చాల యిష్టం.''

''ఓహో! అయితే'' విసుగ్గా చూసాను.

మనోహర్ చిన్నగా నవ్వి చెప్పారు.

''నా భార్యని ఏడిపించడం కోసం ప్రతిసారీ ఆ పేరు కలవరిస్తూ వుంటాను.

**మనోహర్ వెళ్లిపోయాక వైష్ణవికి ఏం తోచలేదు. భోజనం చెయ్యాలనిపించక అల్మారాలన్నీ సర్దుతూ కూర్చుంది. పెళ్లి ఆల్బం దుమ్ము దులిపి ఫోటోలు చూస్తూ ఓచోట ఆగి చిన్నగా నవ్వుకుంది. పెళ్లిలో మనోహర్ తెరచాటుగా చూసిన దొంగ చూపులు ఎవరూ పట్టుకోలేకపోయినా కెమెరా పట్టుకుంది.**

తను రిటార్టు యిస్తుంటుంది.''

''ఇంట్రెస్టింగ్'' అన్నాను.

''నా భార్యలో నాకు నచ్చనివి, స్వతహాగా నాకు యిష్టమైన అంశాలు మాధవి పేరులో ఆపాదించి చెబుతుంటే ఉడికిపోతుంది.''

''నిజమా'' అన్నాను. నాకు ఆశ్చర్యం కలిగింది.

''మీలాంటి అందమైన అమ్మాయితో కలిసి ప్రయాణం చేసానని, మీ పేరు మాధవి అని తెలిస్తే నా భార్య చేసే అల్లరి గుర్తొచ్చి నవ్వొస్తోంది'' అంటూ మీ ఫోటో చూపించారు పర్సులోనిది. నేను కూడా నవ్వేసాను.

సరిగ్గా అప్పుడు జరిగింది ట్రైన్ ఏక్సిడెంట్. ఆయన తలకి పెద్దగా దెబ్బ తగిలింది. స్పృహ తప్పుతుండగా నా చెయ్యి పట్టుకుని అన్నారు.

''ఈ ఏక్సిడెంట్‌లో నేను చచ్చిపోతే యిదంతా నా భార్యకి మీరు చెప్పాలి. నా జీవితంలో వేరే అమ్మాయి లేదని, తననే ఆ పేరుతో పిలుస్తున్నానని...'' చెబుతూనే స్పృహ తప్పిపోయారు.

★ ★ ★

వైష్ణవికి అప్పుడొచ్చింది ఏడుపు. మాధవి సగం చెప్పేసరికే విషయం అర్థమయ్యి వెక్కి వెక్కి ఏడవసాగింది. ఒక్క క్షణం అయితేనేం అనుమానం అనుమానమే. ఆయన్ని అనుమానించానని తెలిస్తే తనని ఎంతగా అసహ్యించుకుంటారో. లోపల అనుకోబోయి పైకే అనేసింది. అమెనే గమనిస్తున్న మాధవి అనునయంగా భుజం నొక్కింది.

''ఆయన మనస్సు స్వచ్ఛంగా వుంది కాబట్టే తన లైఫ్‌లో యింకో స్త్రీ లేకపోయినా వుందని మిమ్మల్ని ఆటపట్టించగలిగారు. ఆయనకి మీమీద అవ్యాజమైన ప్రేమ వుంది. అందుకే పరాయి స్త్రీ దగ్గర కూడా భార్య అల్లరి గురించి చెప్పి మురిసిపోయారు. మీరు అదృష్టవంతులు. ఆయన మీద మీకు ఎనలేని నమ్మకం వుంది. ఆ నమ్మకమే ఆయనకి ఆయుష్షునిస్తుంది. కంగారు పడకండి'' ఓదార్పుగా అంది.

''నిజంగా ఏమీకాదు కదూ'' బేలగా చూసింది వైష్ణవి.

ఇంతలో ఆపరేషన్ థియేటర్ నుండి నర్స్ బయటకొచ్చి అంది. ''లోపల ఆయన మధు మధు అని కలవరిస్తున్నారు. ఇక్కడ మధు ఎవరూ''

''నేనే'' ఒకేసారి అన్నారు యిద్దరూ.

నర్స్ అయోమయంలో పడిపోయింది.

వైష్ణవి, మాధవి ఒకర్ని చూసి ఒకరు మనసారా నవ్వుకున్నారు. ★

